## వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి జాతర



2 లో


# మనం
## కరీంనగర్
జగిత్యాల-రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-మంచిర్యాల-కొమురంభీమ్

మంగళవారం | 14 | మార్చి | 2023 | పేజీలు : 7


# సిపిఆర్‌పై ప్రతి ఒక్కరిలో అవగాహన రావాలి

### క్షేత్ర స్థాయిలో పని చేసే అన్ని రంగాల వారికి సిపిఆర్ పై శిక్షణ

### మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, మార్చి 13 (మనం న్యూస్)ః ప్రస్తుతం చోటు చేసుకుంటున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రతి ఒక్కరికి సిపిఆర్‌పై అవగాహన రావాలని రాష్ట్ర పౌరసరఫరాలు, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది సమాజ సేవను సామాజిక భాధ్యత గా గుర్తెరగాలని, ప్రజలకు సేవ చేయడమే పవిత్ర వృత్తిగా భావించాలన్నారు. నగునూర్ లోని ప్రతిమ వైద్య కళాశాలలో జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్, ఏఎన్ఎమ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీ సూపర్ వైజర్లు, పబ్లిక్ హెల్త్ సెంటర్ సిబ్బందికి లైఫ్ సేవింగ్ టెక్నిక్ పై శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా సిపిఆర్ తీరును అడిగి తెలుసుకున్న మంత్రి స్వయంగా సిపిఆర్ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో కార్డియాక్ అరెస్టులతో చాలా మంది యువకులు ఉన్నట్టుండి అకస్మాత్తుగా మరణిస్తున్నారని, ఇలాంటి మరణాలు ఇక ముందు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా కొనలేనిది ప్రాణం మాత్రమేనని.. మనం చేసిన సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలందరికీ సేవ చేసే అవకాశం దేవుడు మీ అందరికీ కల్పించాడని.. దానిని పవిత్ర వృత్తిగా భావించాలని అన్నారు. కార్డియాక్ అరెస్టు వచ్చిన వారందరినీ సీపీఆర్ చేసి బ్రతికించలేకపోయినా దీని వల్ల ఏ ఒక్క ప్రాణాన్ని కాపాడినా మనం పుట్టిన మానవ జన్మకు ఇంత కన్నా మించిన తృప్తి ఉండదని అన్నారు. ఒకప్పుడు చేసే పనుల వల్ల శారీరక శ్రమ ఉండి ఆరోగ్యంగా ఉండేవాళ్ళమని, ఇప్పుడు తినే అలవాట్లు, ఆటలకు, పనులకు దూరమై శారీరక శ్రమ అనేది లేకుండా పోయిందని..అందుకే అకాల మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. నేటి కాలంలో కార్డియాక్ అరెస్టులకు చాలా కారణాలు ఉన్నాయని, ప్రధానంగా రక్తంలోని కొవ్వే కార్డియాక్ అరెస్టులకు ప్రధాన కారణం అని అన్నారు. నేటి రోజుల్లో ఎలాంటి అలవాట్లు లేని చిన్నపిల్లలకు కూడా కార్డియాక్ అరెస్టు కావడంపై ఆలోచించాలని, కరోనా తర్వాత మన శరీరంలో కొన్ని మార్పులు జరిగాయని అన్నారు. కరీంనగర్ జిల్లాలో కార్డియాక్ అరెస్టులతో మృత్యువాత పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అందుకోసం విద్యార్థులకు కాలేజీల్లో నిర్బంధ వైద్య పరీక్షలు చేయిస్తున్నామని అన్నారు. కార్డియాక్ అరెస్టు లపై తెలంగాణలోనే కరీంనగర్ జిల్లాలో ప్రప్రథమంగా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సిపిఆర్ పై ప్రతి ఒక్కరిలో అవగాహన రావాలని, దీనిని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా భావించి సిపిఆర్ ను నేర్చుకోవాలని సూచించారు. ఈ వైద్య పరీక్షలలో లిపిడ్ ప్రొఫైల్, బిపి, షుగర్, ఈసీజీ, 2డి ఇకో లాంటి పరీక్షలు నిర్వహిస్తామని , యువకుడి రక్తం పరిస్థితి, స్క్రీనింగ్, ఈసీజీ పరీక్షల ద్వారా వచ్చిన ఫలితాల ఆధారంగా మందులు ఇచ్చి ప్రాణాన్ని కాపాడాలని నిర్ణయించామన్నారు. అలాగే నగరంలో రక్షణకు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా కూడా అడ్రెసింగ్ సిస్టం ద్వారా కూడా గుర్తించి త్వరలో వైద్యం అందిస్తామన్నారు. సీపీఆర్ పై క్షేత్ర స్థాయిలో పని చేసే అన్ని రంగాల వారికి శిక్షణ ఇచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కర్ణన్, అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్, పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు, మేయర్ సునీల్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఎంపీపీ తిప్పర్థి లక్ష్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ జువేరియ, మున్సిపల్ కమిషనర్ సేవ ఇస్లావత్ తదితరులు పాల్గొన్నారు.


### జిల్లాలో 11వేల 952మంది విద్యార్థులకు 25పరీక్షా కేంద్రాలలో ఇంటర్ వార్షిక పరీక్షలు

జిల్లాలో మార్చి 15వ తేది నుండి ఏప్రిల్ 1వరకు ఇంటర్ పరీక్షలు

పరీక్షా కేంద్రం పరిసరాలలో 144సెక్షన్ అమలు

జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

5 లో



# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

### కలెక్టర్ హేమంత్ సహదేవరావు



కొమురం భీమ్ ఆసిఫాబాద్, మార్చి 13 (మనం న్యూస్)ః ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోన్నట్లు కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కౌటాల మండలం తాటి నగర్ గ్రామానికి చెందిన దుర్గం శరత్ చంద్ర తన తాతకు సంబంధించిన ఆస్తిని తన తండ్రి నకిలీ పత్రాలు సృష్టించి ఆధీనంలో ఉంచుకున్నారని, తన తాతకు చెందిన ఆస్తిని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ (టి) మండలం లోనవెల్లి గ్రామానికి చెందిన బోనగిరి శ్వేత తన భర్త పేరిట గ్రామ శివారులో గల భూమిని తన పేరిట విరాసత్ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెజ్జూరు మండలం మర్తిడి గ్రామానికి చెందిన కుమ్మరి మల్లు బాయి తనకు చెందిన పోడుభూమిని కవులు కొరకు ఇతరులకు ఇవ్వడం జరిగిందని, అధికారులు సర్వే చేయు సమయంలో వారి పేర్లు నమోదు చేశారని, సవరించి తన పేరు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం తుమ్మిడిహెట్టి గ్రామానికి చెందిన కలగూర శైలజ తాను ఎస్. సి. కార్పొరేషన్ రుణం కొరకు దరఖాస్తు చేసుకున్నానని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెజ్జూరు మండలం మర్తిడి గ్రామానికి చెందిన కుమ్మరి మల్లు బాయి 67 సంవత్సరాల వయసు కలిగి వృద్ధురాలిని అయిన తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



తిమ్మాపూర్, మార్చి 13 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగ రంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. గత రెండు రోజులుగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాల్లో భాగంగా వేదపండితులు ఉరుమడ్ల శ్రీనివాస్, అర్చకులు మురళీధర్ శర్మ, చంద్రశేఖర్ శర్మ, సత్య నారాయణ శర్మ, కిరణ్ శర్మ, వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, గణపతి హోమం, గరుడ స్థంభం ప్రతిష్టా పన అనంతరం మల్లికార్జున స్వామి తో పాటు మేడ లమ్మ, ఎల్లమ్మ, శివలింగం, నందీశ్వరుడు, నాగ దేవత తో పాటు పలు విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డా.ర సమయి బాలకిషన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, సర్పంచ్ మీసాల అంజయ్య, ఎంపీటీసీ కిన్నెర సుజాత సారయ్య, గుజ్జుల రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల ఉపాధ్య క్షులు దావు సంపత్ రెడ్డి, సంఘం అధ్యక్షుడు ఆవుల ఓదెలు, ఆలయ చైర్మన్ పొలం అంజయ్య, కమిటీ సభ్యులతో పాటు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి



జమ్మికుంట రూరల్, మార్చి 13 (మనం న్యూస్)ః జమ్మికుంట మండలం కోరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రేబెల్లి రవి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాసం కాత్యాయని, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ రేబెల్లి రవిని అభినందించారు. ఈ సందర్భంగా కాత్యాయని మాట్లాడుతూ గత సంవత్సరం తమ పాఠశాలకు చెందిన పుల్లూరి అజయ్ కూడా ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. రవి, అజయ్‌లను ఆదర్శంగా తీసుకుని ఈ సంవత్సరం 7వ తరగతి చదువుతున్న పిల్లలు ఇప్పటినుండే వచ్చే సంవత్సరం ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ సాధించేందుకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సందర్భంగా రేబెల్లి రవి ఎంపిక కావడానికి కృషి చేసిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను అభినందించారు.

## సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికుల ఆందోళన

సిరిసిల్ల టౌన్, మార్చి 13 (మనం న్యూస్)ః తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయితీ కార్మికులు సోమవారం కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, వంట వార్పు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్, జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య, మండల అధ్యక్షులు వర్కొలు మల్లయ్య , బుర్ర శ్రీనివాస్ , దుంద్రపెల్లి రవిందర్ , మమిడి నరేష్ , మల్లరం గంగారాజు , రమేష్ , బిక్షపతి, కార్మికులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి జాతర

## ఆకట్టుకున్న పట్నాలు, ఒగ్గు కథ

చిగురుమామిడి, మార్చి 13 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో సోమవారం శ్రీయాలల మల్లికార్జున స్వామి జాతరను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు పూజారులు, యాదవ కులస్తులు ఉదయం నుండి మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని స్వామివారిని వేడుకున్నారు. మల్లన్న పట్నాలు, ఒగ్గు కథ, అగ్నిగుండాలు భక్తులను ఎంతగానో ఆలోచింపజేశాయి. ప్రతి ఏటా నిర్వహించే మల్లికార్జున స్వామి ఆలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి ఉందని ఎమ్మెల్యే సతీష్ కుమార్, భక్తులు సహకరించాలని కోరారు. పైడిపల్లి గంగయ్య మల్లికార్జున స్వామి ఆలయానికి ఐదు గంటల భూమిని గతంలో విరాళంగా ఇచ్చారని పైడిపల్లి సంతోష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు బైరి సంపత్, ఉపాధ్యక్షుడు చీకుట్ల రాజు,వార్డు సభ్యులు సబ్బని సంపత్, కార్యవర్గ సభ్యులు చీకుట్ల కొమరయ్య,పోతరవేణి శ్రీనివాస్, పోతరవేణి కొమురయ్య,ఒదయ్య, తోడేటి శ్రీనివాస్,పైడిపల్లి సంతోష్ గౌడ్,



పైడిపల్లి సంతోష్ కుమార్,పైడిపల్లి సతీష్, కర్రే ఐలేష్,పోతరావేణి మొగిలి,జాగిరి కుమారస్వామి,జాగిరి శ్రీనివాస్, పైడిపల్లి ప్రశాంత్, పైడిపల్లి సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ పనుల్లో తీసుకోవలసిన భద్రతా చర్యలు పాటించి సురక్షితంగా పనిచేయండి



రామగిరి,మార్చి 13 మనం న్యూస్ : సింగరేణిలో 13,03,2023 నుండి 21.03,22 వరకు సివిల్ డిపార్టుమెంటులో భద్రతా వారోత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. సెంటిఆనరీకాలనీలోని సివిల్ డిస్టరిబ్యూషన్ వద్ద ఆర్జీ–3 జియం టి.వెంకటేశ్వరరావు ఆర్జీ–3,ఏపిఏల సివిల్ భద్రతా వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరపత్రాలను,పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి జరిగోచోట కంటే ఇతర పనిప్రదేశాలలో ప్రమాదాలు పెరిగాయని,సివిల్ కార్మికులు ఎత్తైన షెడ్లపై,చెట్లు ఎక్కి పనిచేసేపుడు,బరువైన గడ్డన్ల లాటివి లేపేటప్పుడు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువ,ఇలాంటి పనులు చేసేపుడు సూపర్వైజర్‌చెప్పిన రక్షణ సూత్రాలను,పద్ధతులను తప్పక పాటించిన ప్రమాదాలను నివారించవచ్చును అని,మనం రోజువారీ వ్యక్తిగత జీవితంలో కొన్ని పద్ధతులను పాటిస్తాము.అలాగే పనిస్థలాలలో తప్పని సరిగ నిర్ణయించిన పద్ధతులను పాటించాలి. ఏమీ కాదులే,నాకెంతో అనుభవముంది అనే అతివిశ్వాసం మంచిదికాదు అని జిఎం కార్మికులకు సూపర్వైజర్లకు అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్య, ఎస్‌వోటు జిఎం జి రఘుపతి,ఏరియా రక్షణ అధికారి సిహెచ్ వెంకట రమణ,పర్సనల్ డిజిఎం విలాస్ శ్రీనివాస్,పోద్దార్,సివిల్ ఎస్ఈ పద్మరాజు,సీనియర్ సెక్యూరిటీ అధికారి ఈ.లక్ష్మీ నారాయణలతో పాటు ఇతర అధికారులు ,ఉద్యోగులు, కాంట్రాక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీ అని చెప్పుకోవడానికి సిగ్గుండాలి

### కాంగ్రెస్ నాయకులు రోహిత్ రావు



కొత్తపల్లి, మార్చి 13 (మనం న్యూస్)ః కనీస వసతులు కల్పించలేని నగర పాలక సంస్థ పాలక వర్గం కరీంనగర్‌ను స్మార్ట్ సిటీ అని ప్రకటించుకోవడానికి సిగ్గుండాలని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మేనేని రోహిత్ రావు విమర్శించారు. సోమవారం నగరంలోని 19వ డివిజన్ సాలెహ్ నగర్ లో పర్యటించిన ఆయన ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానంగా తాగునీటి సమస్యపై స్థానిక మహిళలు గోడు వెళ్లబోసుకున్నారు. తాగునీటి సమస్య సాలెహ్ నగర్ లో రోజు రోజుకి పెరిగిపోతుందని, ఎన్నిసార్లు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చిన ఏలాంటి పరిష్కార మార్గం తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఈ సందర్భంగా రోహిత్ రావు మాట్లాడుతూ అసంపూర్ణ అభివృద్ధితో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా నగరంలో ఎన్నో సమస్యలను దాచిపెడుతూ నగర ప్రజలకు రంగుల ప్రపంచాన్ని చూపుతూ నగర పాలక సంస్థ పాలకవర్గం ప్రజల్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. తీగల వంతెన పేరు చెప్పుకుంటూ కనీస సౌకర్యాలను ప్రజలకు చేరవేయడం లేదని ఎద్దేవా చేశారు. స్థానిక మహిళలు తాగు నీటి కోసం దాదాపు 2 కిలోమీటర్లు పయనించి క్యాన్ లలో నీటిని తీసుకురావడం సిగ్గుచేటన్నారు. మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికి మంచి నీరు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకునే కెటిఆర్‌కు ఇక్కడ సమస్యలు కనిపించడం లేదా అని ధ్వజమెత్తారు. స్మార్ట్ సిటీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం నగర పౌరుల యొక్క జీవన ప్రమాణాలు పెంచడమని, నిజమైన స్మార్ట్ సిటీ ని నిర్మించాలంటే స్మార్ట్ నాయకత్వం అవసరముందని పిలుపునిచ్చారు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు కు రాజకీయ ప్రకటనలు చేసే సమయం ఉంది కానీ, నగర వాసుల సమస్యలు పరిష్కరించే సమయం లేదని ఎద్దేవా చేసారు. వీలైనంత త్వరగా ఇక్కడి నీటి సమస్యను పరిష్కరించి స్థానిక ప్రజల దాహన్ని తీర్చి వారికి సహకరించాలని రోహిత్‌రావు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## టైలరింగ్ శిక్షణ శిబిరం సందర్శన



రామగిరి,మార్చి 13 మనం న్యూస్ : సింగరేణి రామగుండం –3 ఏరియాలోని ఓసి–1 ఉపరితల గని ఎక్స్టెన్షన్ ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామమైనటువంటి నాగేపల్లి నాగేపల్లి లో ప్రాజెక్ట్ పర్యావరణ రెమిడేషన్ ప్లాన్లో భాగంగా స్కిల్ డెవలప్మెంట్ కొరకు 60 మంది మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అట్టి శిక్షణ శిబిరాన్ని సోమవారము ఎస్ఓటు ఎం ఎం.రఘుపతి ఇతర అధికారులు సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కే.ఓదెలు,పర్యావరణ అధికారి ఎండి షఫీ,పర్సనల్ డీజీఎం విలాస్ శ్రీనివాస్ పోద్దార్,డివైపి ఎంకే.మారుతి పాల్గొన్నారు.

# ఎన్‌పిడిడికి ఎంపికైన కరీంనగర్ డెయిరీ

**- పాల ఉత్పత్తిదారులకు మరింత సౌకర్యాలు కల్పిస్తాం**

**- అన్ని రంగాల్లో కరీంనగర్ డెయిరీని ముందంజలో నిలుపుతాం**

**: డెయిరీ చైర్మన్ రాజేశ్వర్‌రావు**



కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 13 (మనం న్యూస్)ః కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (కరీంనగర్ డెయిరీ) ప్రతిష్టాత్మకమైన నేషనల్ ప్రాజెక్టు డెయిరీ డెవలప్ మెంట్ ప్రాజెక్టుకు ఎంపికైనట్లు డెయిరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్‌రావు తెలిపారు. జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజన్సీ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తోన్న ఈ ప్రాజెక్టు సహాయంతో డెయిరీని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకుపోవడంతో పాటు పాల ఉత్పత్తిదారులకు మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. సోమవారం డెయిరీలో రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్, నగర మేయర్ సునీల్‌రావులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2022-23 నుంచి ప్రారంభమైన ఈ పథకం, 2025-26 వరకు అమలవుతూ 2026-27 వరకు కొనసాగనున్నట్లు చెప్పారు.

డెయిరీని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పరచడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్ధేశ్యమని తెలిపారు. పాల సేకరణ భవనాలు, పాల పరీక్ష యంత్రాలు, పాల క్యాన్లు, పాల సేకరణ యూనిట్లు, ఫర్నీచర్, సైన్ బోర్డు, నిర్వహణ వంటి సదుపాయాలను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా పశువుల దాణా ప్లాంటు, ఖనిజ మిశ్రమం ప్లాంటు, 1.5 లక్షల లీటర్ల సామర్థ్యంతో పెరుగు తయారీ ప్లాంట్లు ఏర్పాటు చేయడంతో పాటు మార్కెటింగ్ మౌళిక సదుపాయాలకు మద్దతు, వాక్ ఇన్ కోల్డ్ స్టోర్ మిల్క్ పార్లర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో నూతన ఉత్పత్తులను ప్రారంభించి, మార్కెట్లోకి విడుదల చేశారు.

## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన మహిళకు రూ.లక్ష జరిమానా



కొమురం భీమ్ ఆసిఫాబాద్, మార్చి 13 (మనం న్యూస్)ః ఆసిఫాబాద్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని జైనూర్ మండలం రాంనగర్ కి చెందిన పవార్ తయా బాయి అనే మహిళ బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన నేపథ్యంలో లక్ష రూపాయల జరిమానా విధిస్తూ జైనూరు తహసీల్దార్ ఆదేశాలు జారీ చేశారు. గతం లో నాటుసారా తయారు చేసి విక్రయిస్తూ పట్టుబడ్డ సదరు మహిళను జైనూర్ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అయినా ఆమె పద్ధతి మార్చుకోకుండా తిరిగి నాటుసారా విక్రయిస్తూ పట్టుబడగా లక్ష రూపాయల జరిమాన విధించారు. ఈ మేరకు లక్ష రూపాయల జరిమాన వసూలు చేసినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## నూతన పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

### అంబేద్కర్ యువజన సంఘం

తిమ్మాపూర్, మార్చి 13 (మనం న్యూస్)ః న్యూఢిల్లీలో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంటు కొత్త భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో సోమవారం జరిగిన సమావేశంలో మండల అధ్యక్షులు పారునంది జలపతి మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో భారత రాజ్యాంగం నిర్మాణానికి ఆయన చేసిన ఎనలేని కృషి, సేవలను గుర్తిస్తూ రాష్ట్ర సచివాలయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు నామకరణం చేయడం నిజంగా అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలోనే అంబేద్కర్ పేరును నూతన పార్లమెంట్ భవనానికి కూడా పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంతడుపుల సంపత్, సహాయ కార్యదర్శి కోయడ మురళి, నియోజకవర్గ అధ్య క్షులు గంగిపల్లి సంపత్, ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, మండల ఉపాధ్యక్షులు రొడ్డ రమేష్, తాళ్లపల్లి నందకిషోర్, ప్రచార కార్యదర్శి అలువాల సంపత్, నాయకులు దొంత శంకర్, మీసాల శేఖర్, మేకల సునీల్, ఎనగందుల కుమార్, భామండ్ల మల్లేశం ఎనగందుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా కవిత జన్మదిన వేడుకలు



కరీంనగర్, మార్చి 13 (మనం న్యూస్)ః భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంత రావు, స్టూడెంట్ ప్రెసిడెంట్ రాజీ, యూత్ ప్రెసిడెంట్ ఉయ్యాల విష్ణు, జిల్లా కో-కన్వీనర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

శంకరపట్నం, మార్చి 13 (మనం న్యూస్)ః శంకరపట్నం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవపట్నం, ఎరడపల్లి గ్రామాల్లో జరిగిన వేడుకలకు రాష్ట్ర సాంస్క ృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన రసమయి

శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు, లింగాపూర్, మెట్టుపల్లి, ఆముదాలపల్లి, రాజాపూర్, కన్నాపూర్, అర్కండ్ల, ఎరడపల్లి గ్రామాల్లో కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, హుజూరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, పల్లె, ఎంపిటిసిల



ఫోరం అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రైతు మృతికి కారణమైన నలుగురు వ్యక్తుల అరెస్టు

చిగురుమామిడి, మార్చి 13 (మనం న్యూస్)ః అడవి పందుల కోసం విద్యుత్ తీగలను అమర్చి, ఒక రైతు విద్యుత్ షాక్‌తో మృతి చెందడానికి కారణమైన నలుగురు వ్యక్తులను చిగురుమామిడి పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిగురుమామిడి మండలంలోని పీచుపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలో అడవి పందుల కోసం కొంతమంది వ్యక్తులు విద్యుత్ తీగలని అమర్చగా ఆ తీగలకు తగిలి కరెంటు షాక్ తో పీచుపల్లి గ్రామానికి చెందిన రైతు గూడూరు స్వామి రెడ్డి ఆదివారం మృతి చెందారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిన పోలీసులు వెల్లడించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామానికి చెందిన భూనాద్రి ఐలయ్య, చిగురుమామిడి మండలం చిన్న ములుకనూర్ గ్రామానికి చెందిన లోకిని రాములు, లోకిని సంపత్, తిమ్మాపూర్ మండలానికి చెందిన కెంసారం సంపత్‌లు కలిసి రైతుల పంట భూముల్లోకి అడవి పందులు వస్తున్నాయని గమనించి వాటిని పట్టుకొనుట కొరకు చిగురుమామిడి మండలం పీచుపల్లి గ్రామ శివారులోని ఒక రైతు వ్యవసాయ భూమిలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ఎవరికి సమాచారం ఇవ్వకుండా కరెంటు తీగలను అమర్చారు. రాత్రి పూట సంబంధిత అధికారుల అనుమతి లేకుండా ప్రజల ప్రాణాలకు ప్రమాదం జరుగుతుందని తెలిసి కూడా విద్యుత్ తీగలరని అమర్చినందుకు నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తిమ్మాపూర్ సిఐ పి.రమేష్, చిగురుమామిడి ఎస్సై డి.సుధాకర్ తెలిపారు. రైతులు పంట నష్టం జరుగుతుందనే నెపంతో వ్యవసాయ పొలంలో అక్రమంగా విద్యుత్ తీగలని అమర్చి ప్రజలు, జంతువుల యొక్క ప్రాణాలకు ముప్పు వాటిల్లే విధంగా వ్యవహరించరాదని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తూ చట్టరీత్యా చర్యలు తీసుకోవడమే కాకుండా జైలుకు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యుత్ తీగలరని అమర్చి మరొకరి ప్రాణాలని హరించే విధంగా వ్యవహరించిన వారి హత్యా నేరం కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని వారు హెచ్చరించారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఇల్లంతకుంట, మార్చి 13 (మనం న్యూస్): మండలంలోని వంతడుపుల గ్రామానికి చెందిన పలువురికి ఎంపిపి శ్రీనాథ్‌గౌడ్, సర్పంచ్ కట్ట వెంకటరెడ్డిలు సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంతడుపులకు చెందిన దొడ్ల దేవరాజుకు 22వేలు, చింతకింది మణెమ్మకు ముప్పై వేలు, కీసరి సరోజనకు 13వేల రూపాయల విలువైన చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోయిని పద్మ పర్శరాములు, వార్డు సభ్యులు అన్నాడి నవీన్ రెడ్డి, ఎదిరె శేఖర్, లచ్చయ్య, పాక్స్ డైరెక్టర్ మడ్కాడి రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాటు పై సమీక్ష సమావేశం



ఇల్లందకుంట, మార్చి 13 (మనం న్యూస్): అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల ఏర్పాటు పై మంగళవారం హుజురాబాద్ ఆర్డిఓ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల తో కో-ఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు నిర్ణీత సమయంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## నిరుపేద కుటుంబానికి అలియాన్స్‌క్లబ్ పెద్దపల్లి చేయూత




పెద్దపల్లి, మార్చి 13(మనం ప్రతినిధి): నిరుపేదకుటుంబానికి పెద్దపల్లి అలియాన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేయూత నందించారు. కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన కాసని ఐలయ్య గుడిసే దగ్ధం అయ్యింది. తన రెండవ కూతురు వివాహం కోసం దాచుకున్న బంగారం, బట్టలు, డబ్బులు కాలిబూడిదయ్యాయి. ఈవిషయం తెలుసు కున్న అలియాన్స్‌క్లబ్ పెద్దపల్లి అధ్యక్షులు పెర్క నారాయణ, క్లబ్ పీఆర్‌వో సురేందర్, కోశాధికారి రాజేష్, అలియాన్స్‌క్లబ్ పెద్దపల్లి జిల్లా పీఆర్‌వో అల్లెంకి శ్రీనివాస్, డైరెక్టర్ కజ్జపు భగవాన్‌లు ఆ నిరుపేద కుటుంబానికి సోమవారం రూ.5వేల రూపాయలు, మరియు 25కేజీల బియ్యాన్ని కన్న రాజేష్, అన్నం తిరుపతిరెడ్డి సహాయ సహకారాలతో అందించారు. అలియాన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆగ్రామస్తులు కోరారు.



# చిగురుమామిడి ప్రజల సమస్యలు పరిష్కరించండి

## జడ్పీ సమావేశంలో జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్



చిగురుమామిడి, మార్చి 13 (మనం న్యూస్): జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ అధ్యక్షతన సోమవారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో చిగురుమామిడి జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ గళం వినిపించారు. రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో రవీందర్ చిగురుమామిడి మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావనకు తీసుకురాగా, సానుకూలంగా స్పందించిన మంత్రి వాటిని పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా గీకురు రవీందర్ మాట్లాడుతూ వికలాంగుల సర్టిఫికెట్ల జారీలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, స్లాట్ బుకింగ్, సదరం క్యాంపుకు ఎక్కువ సమయమిచ్చి, ఎక్కువ మందికి పరీక్షలు నిర్వహించేలా సరళీకృతం చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య పనులు నిర్వహించే స్కావెంజర్‌కు కనీసం ఐదు వేల జీతమివ్వాలని, మన ఊరు మన బడి కార్యక్రమంలో సుందరగిరి ప్రహరీ గోడ కోసం కేటాయించిన 19 లక్షల రూపాయల ఇజిఎస్ నిధులు రద్దయ్యాయని, ఆ నిధులు యధావిధిగా మంజూరు ఇస్తూ పనులు కొనసాగేలా చూడాలన్నారు. పల్లె ప్రకృతి వనాలు ఎండ తీవ్రతకు ఎండిపోయే అవకాశమున్నందున నీటి సదుపాయం కల్పించి తగిన చర్యలు చేపపట్టాలని కోరారు. గ్రామాల్లో నీటి ఎద్దడిని నివారించేందుకు, రోడ్లపై దుమ్ము ధూళిని తొలగిస్తూ సమగ్ర పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. పిల్లలు, యువకులు కార్డియాట్రిక్ సమస్యలతో హఠాత్తుగా చనిపోతున్నారని విచారం వెలిబుచ్చుతూ, భవిష్యత్తులో ఇలాంటి మరణాలు సంభవించకుండా విద్యార్థి దశనుండి హెల్త్ ప్రొఫైల్ తయారుచేయాలని రవీందర్ కోరారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి, మార్చి 13(మనం ప్రతినిధి): ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, కుమార్‌దీపక్‌లతో కలిసి ప్రజల వద్దనుండి (38)అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన ఆర్జీలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి సత్వరమే పరిష్కరించాలని, దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచరాదని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

### కేక్‌కట్ చేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



పెద్దపల్లి, మార్చి 13(మనం ప్రతినిధి): పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కవిత ఉద్యమ నాయకురాలని, తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ అని, ఆబతుకమ్మ పండుగకు దేశ విదేశాలలో ఒక అంబాసిడర్‌గా వ్యవహరించిన ఎంతో ప్రాచుర్యం కల్పించిందని అన్నారు. ఈకార్యక్రమంలో కాల్వశ్రీరాంపూర్ జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి ఎంపీపీ నూనేటి సంపత్, పెద్దపల్లి పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ లైసెట్టి భిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు పైడ రవి కుమార్, పెంచాల శ్రీధర్,సుంకం మల్లారెడ్డి, ఈర్ల శ్రీనివాస్, కూకట్ల నవీన్, వాసు, కళ్యాణ్, మధు, సంపత్, రంగయ్య, తక్దీర్, కరుణాకర్, కన్నం రమేష్, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ సింహద్వారము ఏర్పాటు

వీణవంక-మార్చి13 (మనం న్యూస్): మండలంలోని శ్రీరాములపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ సింహద్వారము ఏర్పాటులో భాగంగా గుడి ప్రాంగణాన్ని మామిడి తోరణాలు, పూలమా లల తో సర్వాంగసుందరంగా అలంకరించారు. సోమవారం వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య గుడి సింహద్వారాము ఏర్పాటు తో పాటు హోమాదికార్యక్రమాలు నిర్వహించారు. భక్తులతో ఆలయమంతా సందడి నెలకొంది. భక్తులు చేసినశ్రీ సీతారామాంజనేయస్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణ మంతా మారుమ్రోగింది. సింహద్వారము దాతలుసంపత్‌రెడ్డి రజిత దంపతులకు ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బల సమ్మిరెడ్డి తో పాటు సభ్యులు ధన్యవాదాలుతెలిపారు.ఆలయానికి వచ్చిన భక్తలకు అర్చకులుఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం భక్తులకు గ్రామ సర్పంచ్ కొల్లూరి సంధ్య బాపురావు, ఉపసర్పంచ్ బొబ్బల దామోదర్‌రెడ్డి లు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## జిల్లాలో 11వేల 952మంది విద్యార్థులకు

# 25పరీక్షా కేంద్రాలలో ఇంటర్ వార్షిక పరీక్షలు



పెద్దపల్లి, మార్చి 13(మనం ప్రతినిధి): జిల్లాలో ఉన్న 11వేల 952మంది ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు పరీక్షలు రాసేందుకు 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పకడ్బంది ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో 15మార్చి నుండి ఏప్రిల్ 1వ తేది వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షా సమయం ఉంటుందని, ఉదయం ఎనిమిది గంటల నుండి విద్యార్థులను సెంటర్లోకి అనుమతిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 25పరీక్షా కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఫర్నీచర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరిసరాలలో జిరాక్స్ షాపులు మూసివేస్తామని, పరీక్షలలో ఎటువంటి మాల్ ప్రాక్టిస్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. హాల్ టికెట్లను కళాశాలల ద్వారా డౌన్‌లోడ్ చేసుకొని తీసుకోవాలని,, అలాగే ఆల్‌లైన్ ద్వారా వెబ్‌సైట్‌లో విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పొందుపరచడం జరిగిందని, హాల్ టికెట్ డౌన్‌లోడ్ లో సమస్యలుంటే జిల్లా యంత్రాంగానికి సంప్రదించాలని, ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థుల సందేహాలను నివృత్తికోసం రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం హెల్ప్‌లైన్ నంబర్ 040-24601010,040-24655027లను ఏర్పాటు చేసిందని, అదే విధంగా పెద్దపల్లి జిల్లా పరిధిలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ నెంబర్ 9440850216గల నంబర్‌ఏర్పాటు చేశామని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఇంటర్ పరీక్షల నేపథ్యంలో ఒత్తిడికి గురై, మానసికంగా బాధపడుతూ పరీక్షలంటే భయాందోళనలు ఉన్న విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా టెలి మానస్ ఏర్పాటు చేసిందని, 14416అనే టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే మానసిక నిపుణులు విద్యార్థులకు ఒత్తిడిని జయించే విధంగా ఉచితంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తారని ఈసేవలను అవసరమైన విద్యార్థులు వినియోగించుకొని పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకండా పరీక్షలు రారాయాలని కలెక్టర్ సూచించారు.

## బార్ అసోసియేషన్ విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



మెట్ పల్లి, మార్చి 13 (మనం న్యూస్)ః పట్టణంలోని కోర్టు ఆవరణ లో ఎమ్మెల్యే నిధులతో నిర్మించిన బార్ అసోసియేషన్ విశ్రాంతి భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే నిధుల నుండి విశ్రాంతి భవనాన్ని నిర్మింపచేసినట్లు చెప్పారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు న్యాయవాదులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయిన్ పల్లి చంద్రశేఖర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి ఆనంద్, న్యాయవాదులు రాజ్ మహమ్మద్, మగ్గిడి వెంకట నరసయ్య, ఆనంద్ గౌడ్, శ్రీనివాస్, నయీమ్, సాయి కృష్ణ, వెంకటేశ్వర్లు, శంకర్ రెడ్డి, వర్మ, సుమలత, సురక్ష, రాజేందర్, వెంకటస్వామి, గంగాధర్, వినయ్, మహేష్, శంకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపిపి

కొత్తపల్లి, మార్చి13 (మనం న్యూస్)ః కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంధత్వ నివారణే ధ్యేయంగా కెసిఆర్ ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఈ శిబిరం తొమ్మిది రోజుల పాటు కొనసాగుతుందని ఈ 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పిట్టల కరుణా రవీందర్, ఏఎంసీ చైర్మన్ రెడ్డవేని మధు, సర్పంచ్ జింక సంపత్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, శిబిరం ఇన్చార్జి డాక్టర్ శ్రీకాంత్, ఉప సర్పంచ్ మునీందర్ వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కవయిత్రి మల్లమాంబ జయంతి వేడుకలు



గంభీరావుపేట, మార్చి 13 (మనం న్యూస్)ః కవియత్రి మల్లమాంబ జయంతి వేడుకలు సోమవారం గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు ఆధ్వర్యంలో మల్లమాంబ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఆమె చేసే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘ అధ్యక్షులు రాజేందర్, ఉపాధ్యక్షులు ఆకునూరి శ్రీనివాస్, సభ్యులు యాదగిరి, రమేష్, వెంకటస్వామి, రాజయ్య, బాలయ్య, హనుమాన్లు, ఆకునూరి భాస్కర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నేపల్లి తుమ్మల చెరువు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది

### - నాణ్యత లేకుండా, తూతూ మంత్రంగా పనులు నిర్వహిస్తున్నారు

### - చెరువు సమస్యను వెంటనే పరిష్కరించాలి

### : బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి



సైదాపూర్, మార్చి 13 (మనం న్యూస్)ః సైదాపూర్ మండలంలోని వెన్నేపల్లి తుమ్మల చెరువు సమస్య పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, చెరువు కట్ట తెగి గండి పడితే నాణ్యత లేకుండా తూతూ మంత్రంగా చెరువు మరమ్మత్తు పనులు చేపట్టి చేతులు దులుపుకోవడం తో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆరోపించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, స్థానిక ఎమ్మెల్యే స్పందించి తుమ్మలచెరువు వద్ద ఉన్న సమస్యను పరిష్కరించాలని, శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. వెన్నేపల్లి ఎంపిటిసి సభ్యులు జంపాల సంతోష్ గత పది రోజులుగా నల్ల బ్యాడ్జి ధరించి తుమ్మలచెరువు కట్టు కలువ పనులు ప్రారంభించాలని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు సంఘీభావంగా బిజెపి మండల శాఖ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సైదాపూర్ మండల కేంద్రంలో చేపట్టిన నిరసన దీక్షకు ముఖ్యఅతిథిగా గంగాడి కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 వర్షాకాలంలో అకాల వర్షాల వల్ల చెరువు కట్టు కాలువ తెగిపోతే , తూతూ మంత్రంగా ఒక లక్ష రూపాయలతో మరమ్మత్తు చేస్తే 2021 వర్షాకాలంలో మళ్ళీ తెగిపోయిందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు చెరువు మరమ్మతు గురించి ఆలోచన చేయకపోవడంతో, రాబోయే వర్షాకాలంలో మళ్లీ చెరువు తెగిపోయే ప్రమాదం ఉందన్నారు . ముఖ్యంగా చెరువు తెగిపోవడం వల్ల అనేక సమస్యలు కష్టాలు తలెత్తుతున్నాయన్నారు. కట్ట తెగిపోవడంతో స్థానికంగా పెర్కపల్లి శివరాంపల్లి, సర్వాయిపేట, గూడెం గ్రామాలకు దగ్గర దారిలేక మూడు సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చెరువుకు గండి వలన సైదాపూర్ సమ్మక గుట్ట వద్ద రోడ్డు తెగి పంటలు నీట మునుగుతున్నాయని, ముఖ్యంగాఅరేపల్లి సోమారం, బూడిదపల్లి పొలాలు నీట మునిగి అక్కడి రైతులకు కూడా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 9 తొమ్మిది గ్రామాల రైతుల యొక్క పంట పొలాలు నీటమునిగి వాగులాగా మారుతున్నాయని, పంట భూములు, పట్ట భూములు ఎందుకు పనికి రాకుండా పోయి,ఇసుక మేటలు వేయడం తో రైతులు తీవ్రంగా పోతున్నారని చెప్పారు. తుమ్మల చెరువు విషయంలో ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం , యంత్రాంగం స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జన్నాపరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికయినా స్థానిక ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు స్పందించి చెరువు కట్ట నిర్మాణనాన్ని చేపట్టి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెర్క పల్లి ఎంపిటిసి జెల్ల మల్లేశ్,సింగిల్ విండో డైరెక్టర్. పల్లేని ప్రవీణ్ రావు,బిసి మోర్చా మండల అధ్యక్షులు నెల్లి శ్రీనివాస్, దళిత మోర్చా మండల అధ్యక్షులు మాడెపు రాహుల్,మండల కోఆర్డినేటర్ దెంచనాల శ్రీనివాస్,ఒబిసి మోర్చా జిల్లా కార్యదర్శి,కొలిపాక తిరుపతి,మండల ఉపాధ్యక్షులు,మును గంటి సంతోష్, కొండ మల్లయ్య,దొడ్డి శ్రీనివాస్,ఆవుల క్రిష్ణ ప్రసాద్,క్రిష్ణ,గొడిశాల కిరణ్,మేడవేణి నరేష్,పల్లేమీది కుమార్.బైరి శ్రీనివాస్,సద్గుణ చారి,బాషవేణి సంపత్,అందె మహేందర్,గుర్రాల అశోక్ రెడ్డి,దొమ్మాటి వీరన్న,ముత్యాల సదానందం,పుల్ల శ్రీనివాస్,ఒజ్జ రాజు ,మిర్యాల నవీన్ రెడ్డి,బీంరెడ్డి దేవేందర్ రెడ్డి,బండి ఓదేలు,నీర్ల సత్తీష్ ,రాజమౌళి. శశిధర్ రెడ్డి,వంగ సాగర్,వెను గంటి రాజు,మచ్చయ్య,గర్రెపల్లి మహేందర్,ఎలబోయిన తిరుపతి ముదిరాజ్,వెన్కపల్లి రైతులు,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌పిఎస్సీలో అవినీతి, పేపర్ లీకుల వెనుక ఎవరున్నారో తేల్చాలి

**- కవితను జైలుకు పంపాలి**

**-దళిత ముఖ్యమంత్రి, ఛీఫ్ సెక్రటరీని చేసిన తర్వాతనే కెసిఆర్ అంబేడ్కర్ విగ్రహం ముట్టుకోవాలి**

**: బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్**




కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 13 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 80 వేల ఉద్యోగాల పేరుతో నోటిఫికేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి, పేపర్ లీక్ చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని, పేపర్ లీకుల వెనుక ఎవరి హస్తం ఉందో తేల్చాలని, ప్రభుత్వ పెద్దల హస్తం లేకుండా ఇది జరగదని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పోలీసు నియామకాల్లో కూడా అనేక ఇబ్బందులు తలెత్తాయని గుర్తుచేశారు. గత తొమ్మిదేళ్ల పాలనలో నిరుద్యోగులను విస్మరించి,ఎన్నికల సమయం రావడంతో ఆగమేఘాల మీద నోటిఫికేషన్లు ఇచ్చి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. 80 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 8 లక్షల ఉద్యోగాలిచ్చినట్లుగా ఫోజులు కొడుతున్నారని వ్యాఖ్యానించారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో జరిగిన మాలల రాజకీయ చైతన్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లిక్కర్ స్కాంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొని ఈడి విచారణకు హాజరైన ముఖ్యమంత్రి కూతురు కవితను జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. కవిత పంపిన వందకోట్ల సొమ్ము పేదలకు చెందినదేనన్నారు. త్వరలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ చేస్తానని అంటున్న ముఖ్యమంత్రి ముందు ఎస్సీ వ్యక్తిని సిఎం చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ కు, కేసిఆర్ కు మధ్య తేడా ఏం లేదని, ఐదు సార్లు గెలిచారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఎస్సీ వర్గానికి చెందిన అధికారిని రాణి కుముదిని ఛీఫ్ సెక్రటరీ చేసిన తర్వాతనే కేసిఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ముట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే సాయన్న చనిపోతే అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరపలేదని, మరియమ్మను, నేరెళ్ల బాధితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి తీవ్రంగా అవమానించారన్నారు. ఒక పక్క ఎస్సీలకు అన్యాయం చేస్తూ మరోపక్క అంబేడ్కర్ పేరుతో మోసం చేసే పన్నాగాలను బిఆర్ఎస్ నాయకత్వం పన్నుతోందని ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు.వర్గీకరణ పేరుతో మాల,మాదిగలను విభజించి మూడు లక్షల కోట్ల బడ్జెట్ ఆధిపత్య వర్గాల నాయకులు దోచుకుంటున్నారని తెలిపారు. వర్గీకరణ ద్వారా ఎస్సీలకు అందేది కేవలం మూడు వేల కోట్లేనని,మూడు వేల కోట్ల ఆశ చూపి,మూడు లక్షల కోట్లు దోచుకుంటున్నారని పేర్కొన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ఎస్సీల పార్టీ అంటూ కుట్రపూరితంగా మాట్లాడుతున్నారని, బిఆర్ఎస్ పార్టీని వెలమల పార్టీ, కాంగ్రెస్ రెడ్డిల పార్టీ, బిజెపి బ్రాహ్మణుల పార్టీ అని ఎందుకు అనడం లేదని మండిపడ్డారు. బిఎస్పి పేద, అణిచివేతకు గురైన ఎస్సీ, ఎస్టి, బిసి మైనారిటీల పార్టీ అని స్పష్టం చేశారు. ఇసుక కాంట్రాక్టులు,టోల్ గేట్ కాంట్రాక్టులు,హై టెక్ సిటీలో కంపెనీలు ఈ పేద వర్గాలకు ఎందుకు లేవని ప్రశ్నించారు.ఇవన్ని పేదలకు రావాలంటే బిఎస్పిని గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీలో పలు నియోజకవర్గాల నుండి మాలలు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఛీఫ్ కో ఆర్డినేటర్ మంద ప్రభాకర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు దయానందరావు,రాష్ట్ర కో ఆర్డినేటర్ గొల్ల సతీష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిశాని రాంచంద్రం, రాష్ట్ర ట్రెజరర్ సీరొల్ల ఎల్లన్న,జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్,జిల్లా ఇంచార్జి రాజేందర్, రాష్ట్ర కార్యదర్శి లు జక్కని సంజయ్, ఉరుమల్ల విశ్వం, మహిళ జోన్ కన్వీనర్ జన్ను స్వరూప, జిల్లా కన్వీనర్ లు లక్ష్మి, అసెంబ్లీ కన్వీనర్ జెరిపోతుల సుమలత,మహిళా నాయకు రాలు నాగమణి,ఏనుగుల లింగయ్య,అక్కి బాలకిషన్ పాల్గొన్నారు.

## రైతు దీక్ష చేపట్టిన మాజీ జడ్పిటిసి సునీత



మల్లాపూర్, మార్చి 13 (మనం న్యూస్): మండల కేంద్రంలో సోమవారం మాజీ జెడ్పిటిసి సభ్యులు, బిజెపి నాయకురాలు జేఎన్ సునీత వెంకట్ రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వెంటనే ప్రభుత్వం తెరిపించి, రైతులకు లక్ష రూపాయల వ్యవసాయ రుణమాఫీ హామిని వడ్డీతో సహా వెంటనే అమలు చేయాలన్నారు. ధరణి పోర్టల్ కారణంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వ్యవసాయానికి నిరాటంకంగా కరెంటు సరఫరా చేసి పంటలను కాపాడాలని, ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు ముద్దం సత్తన్న, కిసాన్ మోర్చా అధ్యక్షులు భూమేష్, మల్లాపూర్ మండల రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల పట్టణ బిజెపి నూతన కార్యవర్గం

రాజన్న సిరిసిల్ల, మార్చి 13 (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణ భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ ప్రకటించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శిగా శిరస్వాల్ కైలాసింగ్, ఉపాధ్యక్షులుగా చొప్పదండి అంజన్న, ఊరకొండ రాజు, మ్యాన రాంప్రసాద్, గాజుల సదానందం, మోర శ్రీహరి, కార్యదర్శులుగా సుంకోజు రమేష్, కాంభోజు శ్రీధర్, చేనేత సెల్ కన్వీనర్‌గా పంపరి అర్జున్, ద్వావనపెల్లి రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ గా సిరిమల్లె మల్లేశంలను నియమించినట్లు పేర్కొన్నారు.

# క్రీడలు వికాసానికి దోహదం చేస్తాయి

**క్రీడాకారుల నైపుణ్యం, ప్రతిభను వెలికితీసేందుకు మోడీ ప్రభుత్వ కృషి**

**క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

జమ్మికుంట, మార్చి 13 (మనం న్యూస్): క్రీడలు యువత వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని, ఆరోగ్య , ఉత్తేజ కరమైన జీవితాన్ని అందించడంలో క్రీడలు ముఖ్య భూమిక పోషిస్తాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖేలోకరీంనగర్ .. జీతో కరీంనగర్.. పార్లమెంట్ స్థాయి క్రీడోత్సవాలను పురస్కరించుకొని సోమవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు పర్యవేక్షణలో హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక ,మానసిక, సామాజిక శ్రేయస్సుకు ,. ముఖ్యంగా యువతలో నైపుణ్యాలను , ప్రతిభనుమెరుగుపరచడానికి ఎంతగానోదోహదపడతాయన్నారు. అందులో భాగంగా క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో , క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు కల్పించాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ ఖేలో ఇండియా జీతో ఇండియా పేరిట ప్రతి నగరం పట్టణంలో క్రీడా ఉత్సవాలు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు.యువతలో క్రీడా ప్రతిభను ఆవిష్కరించే గొప్ప కార్యక్రమమన్నారు. ప్రధాని సూచన మేరకు దేశవ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఈ క్రీడా మహోత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో పార్లమెంట్ స్థాయి నియోజకవర్గ క్రీడా పోటీలను కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రాల్లో ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో క్రీడాకారుల ప్రతిభ నైపుణ్యాన్ని గుర్తించడానికి దోహదం చేసే అవకాశాలు అధికంగా ఉన్నందున యువత ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడానికి ముందుకు రావడం శుభపరిణామన్నారు .క్రీడా పోటీల నిర్వాణ కన్వీనర్ కళ్లెం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ క్రికెట్, కబడ్డీ, కోకో, వాలీబాల్, అట్లాంటిక్ ఈవెంట్లతో కూడిన క్రీడా కార్యక్రమాలు ఈనెల 20 వరకు



కొనసాగుతాయన్నారు. ప్రధానమంత్రి మోడీ ఊహించిన విధంగానే క్రీడా కార్యక్రమాలు యువతలో జీవన నైపుణ్యాలను పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతంరెడ్డి, జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు జీడిమల్లేష్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి మాడుగుల ప్రవీణ్, ఇళ్ళందకుంట మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,బోగంపాడు సింగిల్ విండో చైర్మన్ కళ్లెం సత్యనారాయణ రెడ్డి,వైస్ చైర్మన్ ఎండీ షఫీ, ఎస్సీ యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి శ్రీనివాస్, యువమోర్చ జిల్లా అధికారి పతినిధి తోట శివశంకర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇళ్ళందకుంట మండల ప్రధాన కార్యదర్శి ఆరెల్ళి శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపు రవి, దొంతుల రాజకుమార్, మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, సాయి, బిజెవైఎం నాయకులు అరికిల్ల సాగర్,శ్రీకాంత్,నవీన్,కంకణాల సురేందర్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ధేశించిన లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలి

### డైరెక్టర్ ఆపరేషన్స్ ఎస్ వికే శ్రీనివాస్



రామగిరి,మార్చి 13 మనం న్యూస్ : అడ్రియాల లాంగ్ వాల్ గనికి నిర్ధేశించిన లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎస్వి కే శ్రీనివాస్ తెలిపారు. సోమవారము ఆయన అడ్రియాల లాంగ్ గనిని సందర్శించి సంబంధిత అధికారులతో రక్షణ,ఉత్పత్తి మొదలగు అంశాలపై చర్చించారు. అనంతరం గనిలోపలికి వెళ్లి నడుస్తున్న పనిస్థలాలను,యంత్రాల పనితీరును సందర్శించి ,పరిశీలించారు. జిఎం ఏపీఏ కే.వెంకటేశ్వర్లు డైరెక్టర్‌కి వివరాలను తెలియజేశారు. డైరెక్టర్ మాట్లాడుతూ నిర్ధేశించిన లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలని,అందుకు తగిన చర్యలను ప్రణాళికలను రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ సీతారామం,ప్రాజెక్ట్ అధికారులు ఓసి టు ఎం.నరేందర్,ఏఎల్ పి కే.నాగేశ్వరరావు,ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘు రామ్‌లతో పాటు ఇతర అధికారులు ఉన్నారు.

## విద్యార్థిని మృతికి సంతాపం తెలిపిన తోటి విద్యార్థులు



రామగిరి,మార్చి 13 మనం న్యూస్ : హిల్ ఫోర్ట్ హై స్కూల్ లో పదవతరగతి చదువుతున్న విద్యార్థిని తుప్పతి హరిణి 25 రోజుల నుండి కిడ్ని వ్యాధితో బాధపడుతూ శనివారం సాయంకాలం పరిమపదించారు. పాఠశాలలో పిల్లలందరితో కలవిడిగా ఉంటూ, చదువులో ముందంజలో ఉంటూ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులచే ప్రశంసలు అందుకునే హరిణి ఒకసారిగా ఇలా జరిగే సరికి విద్యార్థిని,విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు దుఃఖ సంద్రంలో మునిగిపోయారు. సోమవారం ఉదయం పాఠశాల ప్రార్థన సమయంలో సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో పాఠశాలలో నిర్వాహకులు సిహెచ్ తిరుపతిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఫౌండర్ సర్వోత్తమ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి,శ్రీధర్‌బాబు, రంజిత్ రెడ్డి,ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

# కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

**కరీంనగర్ జిల్లా :** కరీంనగర్ క్రైమ్, గంగాధర, గన్నేరువరం, మానకొండూర్ రూరల్.

**జగిత్యాల జిల్లా :** జగిత్యాల టౌన్, జగిత్యాల రూరల్, ఎడ్యుకేషన్, దరూర్ క్యాంపు, మేడిపల్లి, ఇబ్రహీంపట్నం, కథలాపూర్, సారంగాపూర్, గొల్లపల్లి, మల్యాల, ఎండపల్లి,

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** సిరిసిల్ల క్రైమ్, సిరిసిల్ల ఆర్.సి., రుద్రంగి, చందుర్తి, వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, వేములవాడ ఆర్.సి., ముస్తాబాద్.

**పెద్దపల్లి జిల్లా :** పెద్దపల్లి / ఆర్.సి., టౌన్, రూరల్, రామగుండం, కోల్‌సిటి, జూలపల్లి, ఓదెల, పాలకుర్తి, అంతర్గాం, 8ఇన్ క్లైయిన్ కాలని, బసంత్‌నగర్.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
ఇ.నెం. 1-6-169, మమత థియేటర్ ప్రక్కన,
కలెక్టరేట్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.

కె. తిరుపతి రెడ్డి
బ్యూరో ఇంచార్జ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా
సెల్ : 83339 98076